# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

ఆదినారాయణ మా వీధిలోకి అద్దెకు వచ్చేదాకా మాది. ప్రశాంతమైన వీధి అనుకునేవాడిని. అతను వచ్చిన తరువాత మా వీధి, మా జీవితాలు నిస్తేజమైనవి అని మా ఇంటి తలుపు తట్టి కరచాలనంతో మొదలుపెట్టి తనను తాను పరిచయం చేసుకున్నాడు.

తన కుటుంబం, ఉద్యోగం, అభిరుచుల గురించి బ్రీఫ్ ఇంట్రడక్షన్ ఇచ్చి కరచాలనంతో ముగించాడు. దాదాపు ఇదే తీరున వీధిలోని అందరినీ పరిచయం చేసుకున్నాడు.

అంతవరకూ మాకు సంవత్సరం పొడవునా అన్నిరోజులూ చాలా గడుస్తూ ఉండేవి. ఆఫీసు, ఇల్లు తప్ప వీధిలో ఎవరెవరు ఉంటున్నారు, ఎవరు ఏం చేస్తుంటారు అనే ఆసక్తి ఆ వీధిలో ఎవరికీలేదు. అందుకనే ఎంతకాలంగా ఆ వీధిలో అద్దెకు ఉంటున్నా చాలామందితో నాకున్నది ముఖపరిచయం



మాత్రమే.

ఆదినారాయణ రాకతో మా అలవాట్ల పట్ల ఆలోచనలో పడ్డాం. రోజులో కొంత సమయాన్నయినా వీధిలోని వాళ్లతో పంచుకోవాలనుకున్నాడు. పండుగలు అందరూ కలసి జరుపుకోవాలన్నాడు.

అతను మా వీధిలో చేరిన తరువాత వచ్చిన మొదటి పండుగ కృష్ణాష్టమి. అప్పటిదాకా కృష్ణాష్టమి అంటే పిల్లలు ఉట్టికొట్టి జరుపుకునే సంబరం అని మాత్రమే అనుకునే నన్ను నలభై ఏళ్ల వయస్సులో ఉట్టి కొట్టడానికి పరిగెట్టించాడంటే అతను మా జీవితాలను ఎలా ప్రభావితం చేసాడో అర్థం చేసుకోవచ్చు.

అంతేకాదు, అందరి కష్టసుఖాలు అడిగి తెలుసుకునేవాడు. తనకు తోచినంతలో సలహాలు ఇస్తూ ఉండేవాడు.

అంతా బాగానే ఉంది.

కానీ అందరి గురించీ లోతుగా విషయ సేకరణ చేసే అతని అలవాటు ఒక్కొక్కసారి వివాదాస్పదంగా మాట్లాడే తీరు కొంత ఇబ్బందిని కలిగించినా ఎవరూ అంతగా పట్టించుకునేవారు కాదు.

ఒకరోజు మా వీధిలోని కృష్ణమూర్తి తండ్రి గుండెపోటుతో మరణించాడు. అందరం వెళ్లి కృష్ణమూర్తిని పరామర్శించాం.

"ఎందుకయ్యా బాధ పడతావు. మీ నాన్న పూర్తి జీవితాన్ని అనుభవించి కాలం తీరి వెళ్లిపోయాడు'' అన్నారొకరు.

"మిమ్మల్నందర్నీ చక్కగా చదివించాడు. పెళ్లిళ్ళు చేసాడు. ఇల్లు కట్టించి ఇచ్చాడు. బాధ్యతలు అన్నీ తీర్చుకుని మరీ వెళ్లిపోయాడు. ఆయన పొదుపరితనంవల్లనే ఇవన్నీ చేయగలిగాడు'' అన్నాడు మరొక ముసలాయన.

అప్పటిదాకా మాట్లాడకుండా కూర్చున్న ఆదినారాయణ అందుకుని- "ఆయనది పొదుపు కాదండి బాబూ పిసినారితనం. ఎంగిలిచేత్తో కాకిని తోలడు అంటారు చూడండి ఆ రకం'' అన్నాడు.

అందరూ నిర్ఘాంతపోయారు.

ఇదేమిటి ఇతను మర్యాద అనేది లేకుండా ఇలా మాట్లాడుతున్నాడు అనుకున్నాం.

నిజం చెప్పాలంటే ఆదినారాయణ అన్నదాంట్లో తప్పేమీలేదు. పోయిన ముసలాయన అంతటి పిసినారే.

కానీ కృష్ణమూర్తి ముందు అదీ అతని తండ్రి మరణించిన సందర్భంలో అలా మాట్లాడడం మాకు చాలా బాధగా అనిపించింది. కృష్ణమూర్తి మొహం గంటు పెట్టుకుని కూర్చున్నాడు అతన్ని ఏమనాలో అర్థంకాక.

"తప్పయ్యా ఆదినారాయణ! నువ్వలా అనకూడదు. నువ్వు కొత్తగా వచ్చావు కాబట్టి నీకు ఏమీ తెలియదు. ఆయన పొదుపుగా ఉండబట్టే ఈ కుటుంబం ఈ స్థితికి వచ్చింది'' సర్ది చెప్పబోయారు.

"నాకెందుకు తెలియదు. ఈ వీధిలోకి రోజూ ముష్టివాళ్ళు వస్తూ వుంటారు. ఎవరైనా ఈ ఇంటిముందు ఆగడం చూసారా? పొరపాటున ఏ కొత్త ముష్టివాడైనా ఆగితే ఈ ముసలాయన అరిచి గోల చేసి తరిమేసేవాడు'' అని ఇంకా ఏదో అనబోతున్నాడు.

"పద ఆదినారాయణ నీతో పనుంది'' అని బయటకు తీసుకువచ్చి "మతి ఉండే మాట్లాడుతున్నావా?'' అని అడిగాడు.

"నేను అన్నది నిజమా కాదా చెప్పండి?'' అని పట్టుకున్నాడు.

"నిజమయితే మాత్రం వాళ్ల బాధలో వాళ్లుంటే నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడతావా?'' అన్నాను కోపంగా.

"నాకూ బాధగానే వుంది. అంతమాత్రాన నిజాలు అబద్ధాలు అయిపోతాయా?'' అన్నాడు.

ఇంక నాకు అతనితో మాట్లాడాలనిపించక వచ్చేసాను.

ఆ రోజునుంచి ఆదినారాయణను చూస్తే చాలు కృష్ణమూర్తి మొహం మాడ్చుకునేవాడు.


ఆదినారాయణ మాత్రం అదేం పట్టించుకోకుండా మామూలుగానే కృష్ణమూర్తిని పలకరించేవాడు. ఇదంతా చూసిన తరువాత నాకు అర్థమయినదేమిటంటే ఆదినారాయణకి కృష్ణమూర్తిమీదగానీ అతని తండ్రిమీదగానీ ద్వేషం లేదు.

అసలు అతను ద్వేషించే వాళ్ళు ఉంటారనుకోను. తను చెప్పాలని అనుకున్నది ఏదైనా చెప్పేస్తాడు అంతే.

అప్పటినుంచీ మా వీధిలోని వాళ్ళు ఆదినారాయణ విషయంలో జాగ్రత్తగా ఉండసాగారు. కానీ చాలా ఉపద్రవాలు చెప్పిరావు అని మరోసారి రుజువు చేసాడు ఆదినారాయణ.


***

మా ఎదురింటి మేడ మీద కాపురం ఉండే సుబ్బారావు ఏదో కంపెనీలో



## తనివి తీరలేదే?

తారల అనుబంధాల గురించి ఎంత చదివినా తనివితీరదు. అందుకేనేమో మీడియా వారి గురించి ఆసక్తికరమైన కథనాల్ని అందిస్తుంది. ఒక ప్రక్క డేపుల వ్యవహారం నడుస్తుంటే సల్మాన్-కత్రినాల జంట ముంబైలోని రెస్టారెంట్‌ల చుట్టూ తిరుగుతోందిట. మంచి సెక్సీ డ్రెస్‌తో అందర్నీ అలరించే కత్రినా కంట కూడా కన్నీరు కన్పించిందిట. కారణం ఏమిటో కొన్నాళ్లాగితే గానీ తెలియదు మరి. మీడియా కన్ను గప్పి తిరగలేక వీళ్లిద్దరూ ఎంత అవస్థ పడుతున్నారో కదా!



చిన్న ఉద్యోగం చేసేవాడు.

అతని భార్యకి ఖరీదైన జీవితంపట్ల మక్కువ ఎక్కువ. ఎప్పుడూ అది కొనమని ఇది కొనమని సుబ్బారావును వేధిస్తూ ఉండేది.

ఒక రోజు ఆ భార్యాభర్తలిద్దరూ ఏదో విషయమై గొడవ పడుతున్నారు. భోజనం చేసి వరండాలోకి వచ్చిన నాకు ఆ మాటలు వినిపిస్తున్నాయి. అదే సమయానికి మా ఇంటిముందు నుంచి వెళుతున్న ఆదినారాయణకు ఆ మాటలు వినిపించి ఠకీమని ఆగిపోయాడు.

ఒక్కక్షణం ఆ మాటలను ఆలకించి సుబ్బారావు వుంటున్న బిల్డింగ్ గేటు తీసుకుని మేడ మెట్లు ఎక్కసాగాడు.

ఇది చూసిన నేను కంగారుపడ్డాను.

సాధారణంగా భార్యాభర్తల తగువులో బయటివారు జోక్యం కలిగించుకోరు.

అలాంటిది ఈ ఆదినారాయణ వెళ్లాడంటే ఏం కొంప ముంచుతాడో! కానీ అతన్ని ఆపే అవకాశం నాకు లేదు.

మా వరండా నుంచి సరాసరి సుబ్బారావు ఇంటి గుమ్మం ముందుకు వెళ్లి అన్నాడు.

"మీ గొడవలో కల్పించుకుంటున్నందుకు ఏమీ అనుకోకండి. కానీ మీ మంచికోరి చెబుతున్నాను. మీ భర్త ఉత్తముడు. ఆయన ఆర్థిక పరిస్థితి బాగుంటే మీరు అడిగినవన్నీ కొనేవారు. మన సంపాదననుబట్టి మన ఖర్చులుండాలి. మీ పోరు పడలేక ఆఫీసులో ఆలస్యం అయిందని చెప్పి బయట కాలం గడిపి లేటుగా ఇంటికి వస్తున్నాడు. మీ పద్ధతి మార్చుకోకపోతే ఏదో ఒకరోజు సన్యాసుల్లో కలిసిపోతాడు జాగ్రత్త"

అతని అనవసర జోక్యం, అతను చెప్పిన నిజం రెండూ అనూహ్యాలై సుబ్బారావు భార్య ఒక్కక్షణం నిర్ఘాంతపోయింది. అంతలోనే తేరుకుని "నీకు ఎవరింట్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడంతప్ప పనేమీలేదా? ఇంకోసారి మా ఇంటి విషయంలో కల్పించుకుంటే మర్యాద దక్కదు" అని అతని మొహం మీదనే తలుపు ధడేలున వేసేసింది.

మెట్లు దిగి వచ్చిన ఆదినారాయణతో "ఎందుకు ఇలాంటి విషయాలలో కల్పించుకోవడం?" అన్నాను.

"ఒక వీధిలో వుంటున్నాం. ఆమాత్రం పట్టించుకోకపోతే ఎలా? వాళ్ల మంచికోరి చెప్పాను. వినకపోతే ఏం చేస్తాం" అని వెళ్లిపోయాడు.

సుబ్బారావు మంచి కోరే అతను ఈ విషయం బయటపెట్టినా అది సుబ్బారావుని పెనం మీద నుంచి పొయ్యిలో పడేస్తుందని తెలుసుకోలేకపోతున్నాడు అనుకున్నాడు మనసులో.

ఇది జరిగిన తరువాత వీధిలోని వాళ్లకి ఆదినారాయణ అంటే భయం పెరిగిపోయింది.

అతనికి ఎవరింటి రహస్యాలు ఏమేమీ తెలుసో, వాటిని ఎప్పుడు ఏ విధంగా బయటపెడతాడో అని దిగులు పట్టుకుంది.

అతనితో సాధ్యమైనంత తక్కువ మాట్లాడేవారు, వీలైనంత దూరంగా మసిలేవారు.

***

కొన్నిరోజుల తరువాత ఒకరోజు కృష్ణమూర్తి చెప్పిన విషయం విని ఆదినారాయణ మరీ ఇంత ప్రమాదకారా అనుకున్నాను. మా వీధిలోనే ఉంటున్న సహదేవరావుగారు కొడుకు పెళ్లిచూపులకి కుటుంబ సమేతంగా గుంటూరు వెళ్లారు.

వాళ్ళు బస్టాండ్‌లో దిగి బయటకు వచ్చేసరికి ఆదినారాయణ కనిపించాడు. వీళ్ళు అతన్ని చూడనట్టే వెళ్లబోతుంటే అతనే పలకరించాడు.

"రఘు పెళ్లిచూపులకే కదా మీరు వచ్చింది. పదండి నేను కూడా వస్తాను" అన్నాడు.

ఈ విషయం ఇతనికి ఎలా తెలిసిందా అని ఆశ్చర్యపోయారు. పెళ్లికి వెళ్తూ పిల్లిని చంకన పెట్టుకుని వెళ్లినట్లు పెళ్లిచూపులకు వెళ్తూ ఇతన్ని తీసుకుని వెళ్లడం ఎలా? అనే భయం రెండూ ఒకసారే కలిగినా వెంటనే తేరుకుని "మా గురించి నీ పనులెందుకు బాబూ మానుకోవడం" అన్నారు సహదేవరావుగారు.

"కంపెనీ పనిమీద వచ్చాను. అది కాస్తా అయిపోయింది. ఇంక తిరిగి వెళ్లిపోవడమే. సరదాగా మీతో వస్తాను"

"ఇంతమందిమి వెళ్తే బాగుండదేమో" మరొక ప్రయత్నం చేసారాయన.

"పెళ్లిచూపులకు ఎంత ఎక్కువమంది వెళితే అంత సందడిగా వుంటుంది" తిప్పికొట్టాడు.

అతన్ని వదిలించుకోవడానికి ఆయన కుటుంబం ఉమ్మడిగానూ, విడివిడిగానూ ఎన్ని తంటాలు పడ్డా లాభం లేకపోయింది.


## చందమామ!

చంద్రుడు హఠాత్తుగా వచ్చి భూమిపై పడితే... ఇంకేముంది భూగోళమంతా బ్రద్దలైపోయి మానవాళి నశించిపోతుందనుకుంటాము. కానీ ఇది నిజం కాదు. చంద్రుడు భూమిపైకి వస్తున్నప్పుడు భూమియొక్క గురుత్వాకర్షణ శక్తి అలా వస్తున్న చంద్రుడ్ని ముక్కలు ముక్కలుగా చేసేస్తుంది. భూమి యొక్క వ్యాసార్ధానికి నాలుగురెట్ల దూరంలోకి చంద్రుడు వచ్చేసరికి భూమియొక్క గ్రావిటీ కారణంగా చంద్రునిలో ఉత్పన్నమయ్యే డిస్టార్టన్ ఫోర్స్ చంద్రుడ్ని బ్రద్దలు చేసి కొన్ని బిలియన్ల శకలాలుగా మారుస్తుంది. ఈ చంద్ర శకలాలన్నీ భూమి చుట్టూ ఒక రింగ్‌ను ఏర్పాటు చేస్తాయి. ఈ వలయం శనిగ్రహం చుట్టూ ఉండే వలయం మాదిరిగా వుంటుంది. అందువల్ల ప్రమాదం లేదు.

## వంతపాడే పిట్టలు

రెన్‌బర్డ్ అనే పక్షులు ఆడా మగా రెండూ కలిసి జతగా పాటలు పాడతాయి. జతగా ఈ పక్షులు యుగళగీతంలా పాడే పాట చాలా శ్రావ్యంగా ఉండడం విశేషం. ముందుగా ఆడ పక్షి రాగం అందుకుంటుంది. రాగం తారాస్థాయికి చేరగానే మగపక్షి దానితో శృతి కలిపి పాడుతుంది. ఆ తరువాత రెండూ జత కడతాయి. పిచ్చుకలలాగా ఇవి గోధుమ రంగులో ఉంటాయి. ఈ పక్షుల జాతికి చెందినవి అరవై రకాలున్నాయి. ఇవి అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్‌లో ఎక్కువగా ఉంటాయి.

-పి.వి.రమణకుమార్



"నేను అక్కడేమైనా ఇబ్బంది కలిగించేలా మాట్లాడతాననేగా భయపడుతున్నారు. నేను నోరు విప్పను సరేనా'' అనేసరికి ఇంక చేసేదేమీలేక మనసులో తిట్టుకుంటూ అతన్ని తమతో తీసుకువెళ్లారు.

పెళ్లిచూపులు బాగానే జరిగాయి.

పెళ్లికూతురు, కట్నం రెండూ మగపెళ్లివారికి నచ్చడంతో సంబంధం కుదిరినట్లే అనుకుంటుండగా అప్పటిదాకా బలవంతంగా నిగ్రహించుకున్న ఆదినారాయణ మరి ఇంక ఆగలేకపోయాడు.

"రఘు అల్లుడుగా లభించడం మీ అదృష్టం. చిన్న వయసులోనే బ్యాంక్ ఆఫీసరయ్యాడు. ఎవరికి ఏ కష్టమొచ్చినా ఆదుకునే మంచి మనసున్నవాడు'' తన ధోరణిలో చెప్పుకుపోతున్నాడు.

సహదేవరావుగారి కుటుంబం భయంగానే అతని మాటలు వింటోంది. బాగానే మాట్లాడుతున్నాడుగానీ ఎప్పుడు ఏం కూసి కొంప ముంచుతాడో అనుకుని అతనిని ఆపుదామని ప్రయత్నించారు. కానీ అది వాళ్ల శక్తికి మించిన పనే అని తెలుసుకోలేపోయారు.

"ఒక్క రఘూనే కాదండీ. వీళ్ల వంశమే చాలా గొప్పది. వీరి తాతగారు, తండ్రిగారు ఎందరికో ఎన్నో సహాయాలు చేసారు. ఈయన కూడా పేద విద్యార్థులకు తన శక్తిమేరకు సహాయపడుతుంటారు. రఘు చెల్లెలు లక్ష్మి ఆ రమేష్‌గాడి మాయలో పడి వాడితో వెళ్లి ఉండకపోతే వీళ్లని ఎవరైనా వేలెత్తి చూపగలరా?''

ఆడపిల్ల తాలూకు వాళ్ళు మొహామొహాలు చూసుకున్నారు. ఇంకా వాగబోతున్న ఆదినారాయణ జబ్బ పట్టుకుని సహదేవరావుగారు బయటకు లాక్కుపోయారు.

ఇదంతా చెప్పి ఆ సమయంలో అతన్ని ఎందుకు మర్డర్ చేయలేదా అని ఇప్పటికీ పశ్చాత్తాపపడుతున్నారు ఆయన.

ఇంత జరిగిన తరువాత నాకు ఆదినారాయణతో మాట్లాడాలనిపించలేదు. ఎలాగూ చెప్పినా అర్థం చేసుకోడు.

మా వీధిలోని కొందరు ఆదినారాయణ ఇంటి ఓనర్‌కి ఫోన్ చేసి అతని ప్రవర్తన చాలా ఇబ్బందికరంగా ఉందని, అతనిచేత ఇల్లు ఖాళీ చేయించమని కోరారని తెలిసింది.

ఇది జరిగిన కొద్దిరోజులకే నాకు ట్రాన్స్‌ఫర్ అయి హైదరాబాద్ వెళ్లిపోయాను.

★★★

దాదాపు పదిహేను సంవత్సరాల తరువాత అనుకుంటాను ఒకరోజు విజయవాడ రైల్వేస్టేషన్‌లో ట్రైన్‌కోసం ఎదురుచూస్తుండగా ఆదినారాయణ కనిపించాడు.

అతనిలో పెద్ద మార్పులేదు. ఒళ్ళు చేసాడు అంతే. అతనితోపాటు పదిమంది వున్నారు.

హడావుడిగా వాళ్లతో మాట్లాడుతూ వస్తున్న అతను నన్ను చూసి గుర్తుపట్టి తక్కున ఆగిపోయాడు.

"బాగున్నారా? చాలాకాలమయింది మిమ్మల్ని చూసి'' అని తనతో వస్తున్నవాళ్లను ట్రైన్ దగ్గర వెయిట్ చేయమని పంపేసాడు.

"బాగానే ఉన్నాను. మీరు పిల్లలు ఎలా వున్నారు?''

"అంతా బాగానే వున్నాం. ఉద్యోగంలో ఎదుగుబొదుగూ లేదని అది మానేసి కొంతకాలం చిన్న చిన్న కాంట్రాక్టులు చేసాను. తరువాత రాజకీయాల్లో చేరాను. రెండుసార్లు కౌన్సిలర్‌గా చేసాను. ఈసారి మున్సిపల్ చైర్మన్ టిక్కెట్‌కి ప్రయత్నిస్తున్నాను''

"నువ్వు రాజకీయాల్లో దిగావా?'' పాత చనువుతో ఏకవచనంలో అడిగి నాలిక కరుచుకున్నాను.

అతనిప్పుడు చాలా ఎదిగిపోయాడు మరి.


కానీ అతను అది పట్టించుకోకుండా "ఎందుకు అంతగా ఆశ్చర్యపోతున్నారు. నా మాట తీరు గురించేనా మీ అనుమానం?'' అన్నాను.

తలూపాను.

"ఇక్కడ ఎంత వివాదాస్పదంగా మాట్లాడితే అంతగా ప్రచారంలో ఉంటాం. ఆలోచించి తక్కువ మాట్లాడే దానికన్నా తెలిసో తెలియకో ఏదో ఒకటి మాట్లాడేస్తూ ఉంటే జనం మనల్ని మర్చిపోరు. మీరంతా నా మాట తీరుకి నొచ్చుకునేవారుగానీ ముక్కుసూటిగా మాట్లాడతానని రాజకీయ వర్గాల్లో నాకు మంచి పేరుంది. దానికితోడు ఎగ్రెసివ్‌గా ఉండేసరికి ఫైర్‌బ్రాండ్ అని పేరు పెట్టేసారు. యూత్‌లో నాకు మంచి ఫాలోయింగ్ వుంది. నాకు చైర్మన్ టిక్కెట్ ఇస్తే ఒక తంటా, ఇవ్వకుంటే మరో తంటా. తేల్చుకోలేకపోతున్నారు పార్టీ పెద్దలు'' అన్నాడు నవ్వుతూ.

★

## మనసున మనసై



తారల కుటుంబ సంబంధాలు విచిత్రంగా ఉంటాయి. సినిమాల్లోకి వచ్చాక పెళ్లిచేసుకుని పిల్లల్ని కన్నాక, విడిపోయి హీరో, హీరోయిన్లు మళ్లీ పెళ్లిచేసుకోవడం చేస్తుంటారు. సినిమాల్లో లాగే వీరి బంధాలు కూడా వంగాడ చీల్ల వంచచ్చటలాగే ఉంటాయి. అయితే రాకేష్‌రోషన్ తనయుడు హృతిక్‌రోషన్, సుజానె ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉంటారు. ఎక్కడ ఫంక్షన్ జరిగినా వీరిద్దరూ హాజరవుతున్నారట. హృతిక్ లైఫ్‌స్టయిల్‌ని ఆయన భార్య చాలా ప్రభావితం చేస్తోందిట. ఈడూజోడూ, తోడూ నీడ అంటే ఇదేకదా!

